# తెలుగు బస్సు

ఎలాగయితే నేం, ప్రాణాలకు తెగించి- పోరాడి... విశాఖపట్నం వెళ్లే బస్సు లోకి జొరబడగలిగినందుకు నన్ను నేనే అభినందించుకున్నాను. సీటు కూడా దొరికేసరికి నా ఆనందం అంతా యింతా కాదు. బట్టలు నలి గితే ఏం? ఎముకలు నొప్పులు పుడితే ఏం? జోళ్ళు తెగితే ఏం? నేను బస్సులోకి రాగలిగాను, సీటూ సంపా దించుకోగలిగాను. అది తక్కువ విజ యం కాదు.

నా ముందు మహిళల స్థలం. నా వెనుక పురుషుల బల్లలు.

"ఈ మధ్యేం జరిగిందో తెలుసా?" నా వెనుక నుంచి.

"నాకు తెలియదు. చెప్పు"

"మా బామ్మర్ది అప్పారావు లేడూ, సివం చెలం తమ్ముడు... వాడికి స్కూటరు ప్రమా దం జరిగింది"

"అయ్యో! పాపం... దెబ్బలేమయినా తగిలాయా?"

"దెబ్బలంటావేమిటి? స్కూటరు గుద్దీ సరికి రోడ్డుమీద పడిపోడంతో మణికట్టుకింద చేతివేళ్ళూ, చీలమండ కింద కుడి పాదమూ దుర్మరణం చెందాయా ఘోర రోడ్డు ప్రమా దంలో."

నాకు నవ్వాగడంలేదు- ఆ మనిషి భాషకి. చేతివేళ్లూ, పాదమూ దుర్మరణం చెందడం!... తలుచుకు తలుచుకు మనసులో నవ్వుకోసాగాను. అంతలో-

"ఒలే లొాదినో...యిట్రా... నీకు సీటుం చాను" అంటూ నాముందు సీటులోంచి ఓ పెద్ద శాల్తీ గట్టిగా కేకేసింది బస్సు అదిరేలా.

ఆవిడ- ఆర్టీసీ బస్సంత వుంది. వొంటినిండా బంగారు నగలతో కోలారు గోల్డ్ ఫీల్డ్‌లా వుంది. ఆవిడ ముఖంనిండా కులం తాలూకు దర్జా వుంది. ఆవిడ ఒంటినిండా డబ్బు తాలూకు దర్పముంది. సినిమాల్లో బుద్దుడి తలచుట్టూ




## ఐ. కవిత

కాంతి చక్రం తిరిగేటట్లు ఆవిడ చుట్టూ గొప్పతనం తిరుగుతూందా అనిపిస్తూంది.

"నువ్వేనేటే అప్పయ్యమ్మా... ఇంకెవరో అనుకున్నాను నాను..." అంటూ ఆ రెండో శాల్తీ ఆవిడ పక్కన కూర్చుని... "ఏడకెడుతున్నావ్?" అడిగింది.

"పట్నం." పట్నమంటే విశాఖపట్నం.

"ఇశాపట్నమా?"

"వోల్తేరు. వొాయిజాగులో దిగి వోల్తే రెళ్లాలి..."

"వోల్తేరులో నీకేటి పనే వొదినా?"

"ఆ మధ్య మా రెండో డాట్టరుకి మారే జ్జేశాం కదా..."

"మీ డాట్టరెవరే?"

"ప్చ్... డాట్టరంటే (డాటరు) అమ్మాయి..."

"మీ బొాట్టి పేరు నూకాలమ్మ కదే. డాట్టరంటావేటీ?"

"అదేలే. నీకు తెలవదు. మరే, మారేదా అల్లుడికి మాటిచ్చాం, సారె గనంగా పెడతా మని."

# శ్రేష్ఠమైనవాటినే కొనేవారు ఏరికోరి కొనేవి రాగి అడుగుతోగూడిన కాళీ కాపర్ బాటమ్ స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు.




**ఎందుకంటే కాళీ ఒక్కటే సాటిలేని అనేక అనుకూలతలు సమకూర్చేది**

కాళీ మార్కు 35 సంవత్సరాలకు పైగా స్టెయిన్‌లెస్ స్టీల్ వంట పాత్రల విశిష్టతకు ప్రసిద్ధికెక్కినది; అంతేకాదు, ఈనాడు, రాగి అడుగు గల వంట పాత్రలకు నం. 1 పేరు.

కాళీ కాపర్‌బాటమ్ వంట పాత్రలలో ప్రత్యేక ప్రయోజనాలు.

* త్వరితమైన వంట:
  వంటకు పట్టే సమయం 50% తగ్గుతుంది. కారణం, రాగి అన్ని లోహాలకంటే అత్యధిక ఉష్ణవాహక లోహం. (వెండికి మాత్రమే రెండవది.)
* తక్కువ ఇంధన వినియోగం:
  తక్కువ మంటతోనే వంటంతా చెయ్యవచ్చు. సర్వత్ర సమానంగా వ్యాపించే వేడివల్ల మంట మచ్చలుగాని, వంటకాలు మాడిపోవడంగాని జరుగదు.
* మన్నికగల విలువ:
  గుణగణాల దృష్ట్యా, స్టెయిన్‌లెస్ స్టీలు, రాగి, అణువుతో అణువుగా పరస్పర బంధితం కావడంవల్ల, ఆ రెండిటి మధ్యా విడదీయరాని బంధనం ఏర్పడుతోంది; అంతేగాక, రాగి బంధనం పాత్రయొక్క అట్టడుగు గోడలదాకా వ్యాపించి వుండడంవల్ల మంట, దాని వేడి, రెండూ వంటకు పూర్తిగా ఉపయోగపడుతుందనే హామీ లభిస్తోంది.

గృహిణుల విశ్రాంతికి ఎక్కువకాలం లభిస్తుంది. ఉద్యోగాలు చేసే స్త్రీలకు వంట త్వరగా పూర్తవుతుంది. ప్రతి ఒక్కరికీ–తక్కువ ఇంధనం ఖర్చు, బాగా వండిన వంటకాలు, దీర్ఘకాలపు విలువ.

kali ELECT
నకిలీల విషయంలో జాగ్రత్త! కాళీ ట్రేడ్‌మార్కు వుందా లేదా చూడండి.
kali

విక్రయ ఏజెంటు:
శ్రీ విద్యా ఏజెన్సీస్, కుంభేశ్వరర్ సన్నధి, కుంబకోణం 612 001
ప్రాంతీయ ఏజంట్లు:
సమ్ము & కో, పోస్ట్‌బాక్స్ నం.3622, ఎమ్.జి రోడ్, ఎర్నాకుళం, కొచ్చిన్ 682011, ఫోన్: 361139
ఈస్ట్ ఇండియా కంపెని, 3, అమృత బెనర్జీ రోడ్, (కాళీఘాట్ పోస్టాఫీస్ ఎదుట) కలకత్తా 700 026, ఫోన్: 471840
విక్టరీ మెటల్స్, 101, ఖేత్వాడీ మెయిన్ రోడ్, బాంబే 400 004 ఫోన్: 380075/354507
జె.సి.మాన్‌చందా.15 ఎ/35, కరోల్‌బాగ్, న్యూ ఢిల్లీ 110 005, ఫోన్: 562019

GK&E.M85.71 Tg.



మహిళా మాస పత్రిక
చదవండి! చదివించండి!!

వనితాజ్యోతి

ఆకర్షణీయమైన సీరియల్స్,
ఉత్సుకతను రేకెత్తించే కథలూ
ప్రముఖులతో ఇంటర్వ్యూలూ
ఇంకా ఎన్నో ఆకర్షణలతో
వెలువడే




"ఏం పెడతన్నారేటి సారె?"

"లడ్లు, జంతికలు..."

"మా అల్లుడు పాతకాలపోడేటి లడ్లుతో సంకలు గుద్దీసుకోడానికి? టెంటుక్లాసు పాసై వింటరు సదూతున్నాడు."

టెంట్ క్లాసంటే- నాలుగా? ఇంటరంటే ఐదా?"

"నీకు తెల్దులే. వింటరంటే చాలా పెద్ద కళాసు."

"కళాసీ పనా!.."

"చస్... నీకేటీ తెల్దు. వొల్లకో. ఆళ్లెంత గొప్పోళ్లనుకున్నావు! మా అంత గొప్పోళ్ళు. కనకనే- ఏటడిగారో సారె పెట్టమని తెలుసా?"

"ఏటడిగారేటి? నాకేటెరుకనేదు."

"ఆ పేరేటో నాకూ సరిగ జ్ఞాప్తినేదు.. బోండా మోర్టారు సైకిలు..."

"ఓహో! తురుతురా...?"

"ఆ. అంతేననుకున్నావేటి... డ్రైనింగు టేబులిమ్మన్నారు."

"అదేటో?"

"కూడు తింటారు బల్లమీద. అదీ."

"ఏటి సిత్రం... నేల మీద కూకుని తిన్లేరేటి? బల్ల కావాలా? ఎత్తుబల్ల.."

"అంతటితో వొల్లకున్నారేటి... అల్లుడు నోరిడిచి - నన్నంటే నన్ను.. 'అత్తా! సోపాకం బెడ్డు కొనివ్వవా' అన్నాడు..."

"తోపకేం బాగ్గెం? ఇంత తోప (అంబలి) కాచి పోసియ్యనేక పోయావా, ఆకలిమీదుండాడు కాబోలు..."

'అచ్చిస్... తోపా కాదు, సోపా... సోపా కం బెడ్డంటే- కూర్చుందుకూ, వాల్చుకుని కునికేం దుకూ కూడా పనికొచ్చేదన్నమాట. గొప్ప గుం టదిలే గదిలో ఏసుకుంటే..."

నేను నవ్వాపుకోలేక పోతున్నాను ఆవిడ ఆంగ్ల భాషకి. నవ్వితే ఆవిడ నన్ను ప్రాణాలతో మిగలనివ్వదు. ఆర్టీసీ బస్సులా బహు భయంకరంగా వుందావిడ. అందుచేత దృష్టిని మరల్చుకుందుకు పేపరు తీశాను.

బస్సు పరుగెడుతూంది- భాషలా కుదుపులు, మలుపులు...బ్రేకులతో. ●